# సూర్య




నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 8 ఫిబ్రవరి 2025

# మెరుగైన విద్యాబోధన సరైన వసతి సౌకర్యాలు

## విద్యార్థులకు కల్పించాలి : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

హాస్టల్లో నిద్ర చేయడంతో విప్లవాత్మక మార్పులు తథ్యం నాణ్యమైన గుణాత్మక విద్య, నూతన మెనూ పగడ్బందీగా అమలు శుక్రవారం రాత్రి మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో రాత్రి బస



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెరుగైన విద్యా బోధన సరైన వసతులు సౌకర్యాలు విద్యార్థులు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు శుక్రవారం కలెక్టర్ నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో కలెక్టర్ రాత్రి బస చేశారు. అంతకుముందు విద్యార్థులతో మాట్లాడి వారి



సమస్యలుతెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్, భోజనం తయారీ చేసే విధానాన్ని పర్యవేక్షించారు.అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసిన కలెక్టర్.. వారికి తగు సలహాలు, సూచనలు చేశారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని జిల్లాలో హాస్టల్లోని భోజన నాణ్యత మెరుగైందని,విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన తెలిపారు. ప్రస్తుతం105 హాస్టల్లో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు అంతా పనిచేశారని,



జిల్లాస్థాయిలో అయ్యే వసతుల ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని త్వరలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు పని చేస్తున్నామని తెలిపారు.విద్యలో అత్యంత వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇటు ఉపాధ్యాయులకు విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్, శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఎఫెక్ట్

## వార్తకు స్పందించిన అధికారులు


చీకటి రాత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలు కనికరం లేని విద్యుత్ అధికారులు

- సమాచారం లేకుండా మీటర్ల తొలగింపు
- విద్యుత్ పునరుద్ధరణకు డి డి చెల్లించాలి
- డబల్ బెడ్ రూం ఇచ్చారు
- విద్యుత్ మంజూరు మరిచారు
- మీటర్లు లేని డబల్ బెడ్ రూంలు
- భద్రత లేని జర్నలిస్టుల జీవితాలు
- పొంతన లేని విద్యుత్ అధికారుల వివరణ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: చీకటి రాత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలు కనికరంలేని విద్యుత్ అధికారులు అనే వార్త శుక్రవారం రోజున సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించిన వినియోగదారులకు మీటర్లు అమర్చి విద్యుత్ సరఫరా అందజేయడంతో సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ ఉన్నతాధికారులకు వినియోగదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద సుమారు 40 రేషన్ బియ్యం పట్టివేత



మిగతా 4లో

# కొల్లూరు డబుల్ బెడ్రూంలలో అన్ని రకాల వసతులు కల్పించాలి



- కాలనీలో 7258 కుటుంబాలకు చెందిన 30 వేల జనాభా

: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



- నూతన పట్టణాన్ని తలపించేలా 2 బిహెచ్ కె కాలనీలో వసతులు కల్పించాలి

మిగతా 5లో

# అమీన్పూర్ లో హైడ్రా కమిషనర్ పర్యటన



మిగతా 7లో

# సామాజిక సమానత్వం కోసమే కులవర్గీకరణ : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కులవర్గీకరణ చేపట్టి దానిని రాజ్యాంగబద్ధంగా అమలు చేసినప్పుడే సామాజిక సమానత్వం అనేది జరుగుతుందని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. కార్పొరేటర్ కార్యాలయంలో బిజెపి ఆధ్వ ర్యంలో వర్గీకరణకు మద్దతుగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ...వర్గీకరణతోనే ఎస్సీ , బీసీ తదితర అన్ని కులాల వారికి సామాజిక, ఆర్థిక, రాజ కీయ రంగాలలో తగిన న్యాయం జరుగు తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యంలో అందరికీ సమన్యాయం జరగా లనే మంచి ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ దిశగా నిరంతర కృాషి చేస్తూ,
ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మంద కృాష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి తన సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయ కులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, గడప నవీన్, కరుణశ్రీ ,ఒగ్గు మురళి, సాయిబాబా, రామ కృాష్ణ, శ్రీనివాస్ యాదవ్, రాధ, అనిల్, నట రాజ్, అలివేలు, సుజాత, ఝాన్సీ,రమణ, ప్రసాద్ చౌదరి,రేఖ,సంధ్య, సత్యవతి, కృాష్ణ, పవన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేయాలి

▶▶ 14న రాష్ట్ర వ్యాప్త బంధుకు పిలుపు ▶▶ మాల మహానాడు నేతల వెల్లడి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 14న తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృాష్ణ స్వరూప్ అన్నారు. రేవంత్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జేఎన్ రావు , ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్, జయరాజ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలుపరుస్తున్నాడని అన్నారు. ఎస్సీలలో లేని సంచారజాతులకు 1 శాతం రిజర్వేషన్లు కల్పించడం విడ్డూరం అన్నారు. ఈ వర్గీకరణతో 57 ఉపకులాలకు అన్యాయం జరిగిందని చెప్పారు. జాతీయ ఎస్సీ కమిషన్ సంప్రదించకుండా వర్గీకరణ చేయడం రాజకీయ కుట్రలో భాగమని అన్నారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామని చెప్పారు. కొంతమంది మాల ఎమ్మెల్యేలు, మంత్రి పదవులకు ఆశపడి జాతికి ద్రోహం చేశారని ఆవేదన చెందారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై దండయాత్రకుమాలలు సిద్ధంగా ఉండాలని కోరారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాల మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి వర్గీకరణ అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పారిశుద్ధ్యం, దోమల నిర్మూలనపై అవగాహన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 కార్యక్ర మంలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటి కమీషనర్ జి.రాజు ఆదేశాల మేరకు పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో 140 మల్కాజిగిరి డివిజన్ బలరాంనగర్ కాలనీలో 'పారిశుధ్యం, దోమల నిర్మూలన'పై స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ హజరైనారు. ఈ సందర్భం గా కాలనీలో పాదయాత్ర నిర్వహించి, ప్రతి ఇంటిలో ఉన్న పూల కుండీలు, నిరుపయోగంగా ఉన్న కూలర్స్, టైర్లు, చెత్తాచెదారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, నిరుపయోగ వస్తువులు ఇంటిలో ఉంచుకోరాదని యజమానులకు సూచించారు. వీటి వల్ల దోమలు ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుందో వివరించారు. వెంటనే ఎంటమాలజీ సిబ్బందిచే లార్విసైడ్ పిచికారీ చేయిం చారు. సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద శాస్త్రీయ పద్ధతిలో దోమల నిర్మూలనకై చర్యలు తీసుకుంటున్నామని, దోమల ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఇంటి పరిసరాలలో మాత్రమే దోమల ఉత్పత్తి అధికంగా జరుగుతుందని, అందుకు కాలనీ వాసులు నిరుపయోగమైనటువంటి వస్తువులను తొలగించాలని కోరారు. ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని, ఇవ్వని వారికి రూ. 1000 జరిమానతో పాటుగా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ లు బాలమణి, గిరి, ఎంటమాలజిస్టు వనజ, దయానంద్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య హాస్పటల్ ప్రారంభం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు మానవసేవే మాధవ సేవ అనే ధర్మంతో సేవాభావంతో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. అత్యధిక సేవలు, ఆధునిక వసతులతో కూడిన రాంనగర్లోని సౌమ్య హాస్పిటల్ పునర్ ప్రారంభ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై హాస్పటల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంనగర్ పరిసర ప్రాంత ప్రజలకి కాకుండా తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వస్తున్న పేద ప్రజలకు గత నాలుగు దశాబ్దాలుగా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న సౌమ్య హాస్పిటల్ సేవలను ఆయన అభినందించారు. హాస్పటల్ ఎండి డాక్టర్ రాజేశ్వర్ రావు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలను అందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అతని సతీమణి దివంగత డాక్టర్వరలక్ష్మి పేరు మీద పేదలకు ఉచిత వైద్య సేవలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. అతని ఇద్దరు కుమారులు కుమార్తె కోడలు అందరూ డాక్టర్లు గా వైద్య సేవలు అందించడం హాస్పిటల్ యొక్క ప్రత్యేకత అని ముఠా గోపాల్ పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సౌమ్య హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ సేవా భావంతో తమ హాస్పిటల్ ను కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాన్ శ్రీనివాస్, డాక్టర్ సాహిత్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్యామ్ సాకర్, డాక్టర్ శ్రీ కీర్తి తోపాటు పలువురు ప్రముఖ వైద్యులు, శ్రీనివాస షాపింగ్ మాల్ యజమాని చెరుపల్లి యాదగిరి పాల్గొన్నారు

# మార్చ్ 2004 నుండి రిటైరైన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

హైదరాబాద్, మేజర్న్యూస్: తెలంగాణ ప్రభుత్వం నిధుల లేమి పేరుతో పెన్షనర్లకు ఇవ్వవలసిన పెన్షనరీ బెనిఫిట్స్తో పాటు 5 డిఎ వాయిదాలు చెల్లించకుండానే వాయిదా వేస్తూ వస్తోంది. ముఖ్యంగా మార్చ్ 2004 తర్వాత రిటైరైన పెన్షనర్లకు చెల్లించవలసిన (1) జి.పి.ఎఫ్–తాము ఉద్యోగంలో నుండగా దాచుకున్న సొమ్ము తిరిగి చెల్లించుట (2) తాము చెల్లించిన లైఫ్ ఇన్సూరెన్స్ సొమ్ము (3) రిటైర్కాగానే చెల్లించవలసిన గ్రాట్యుటీ (డిసిఆర్జి) (4) తాము అమ్ముకున్న పెన్షన్ 40% సమానమైన సొమ్ము (కమ్యూనిటేషన్ మొత్తం) మరియు (5) రిటైరైనప్పుడు తమ ఖాతాలో మిగిలియున్న ఆర్జిత సెలవులకు సమానమైన నగదు మొత్తం ఇవన్నీ తెలంగాణ ప్రభుత్వం మార్చ్ 24 నుండి చెల్లించుట మానివేసింది. రిటైర్ కాగానే తాము పిల్లల పెళ్లిళ్లు, పిల్లలకు ఉద్యోగ ఉపాధికి ఏర్పాటు ఇండ్లు కట్టుకోవటం, కొనుకున్న ఇండ్ల అప్పులను చెల్లించటం ఇలాంటి వాటిని ప్లాన్ చేసుకొనియుంటారు బిల్లులు చేసి, మంజూరు చేసి "టోకెన్లు ఇచ్చి" ఇ–కుబేర్కు పంపి పదినెలలకు పైగా నగదు చెల్లించకపోవడం మరీ అన్యాయం. ఒక్కొక్కరికి 40నుండి, 50 లక్షల వరకు రావలసి యుండగా "ఇ–కుబేర్"లో పేరుకుపోవడం వల్ల ఇటు పదినెలలుగా వడ్డీరాదు, అటు అప్పులు చేసిన చోట వాయిదాలు కట్టక వడ్డీ పెరిగి బ్యాంకులు, అప్పిచ్చిన వారి నుండి వత్తిడితో పాటు అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. అనారోగ్యం పాలైన సందర్భంలో ప్రభుత్వం నుండి రావలసిన సొమ్మురాక, ఆరోగ్య కార్డులు పని చేయక పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు అనేక బాధలు పడుతున్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకుంటానని వీడియో తీసి వైరల్ చేసినా పెన్షనర్కు గంటల వ్యవధిలో చెల్లించారు. కొందరు పెన్షనర్లు హైకోర్టునుఆ ఆశ్రయించి తమ పక్షాన ఉత్తర్వులు పొందగా 8వారాలలో చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. దీనిని చూసి పెన్షనర్లు అందరూ హైకోర్టును ఆశ్రయించే ప్రయత్నం చేస్తూ వేలాది డబ్బు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భేషజాలకు పోకుండా పెన్షనర్లను వారి కుటుంబ సభ్యులను మరింత ఇబ్బందులపాలు చేయకుండా వెంటనే ఇటీవల రిటైరైన పెన్షనర్లందరికి వారికి రావలసిన "పెన్షనరీ బెనిఫిట్స్" చెల్లించాలని కోరుతున్నాము. త్వరలో సానుకూల నిర్ణయం గైకొనాలని సెక్రె టరీ జనరల్ టి. శుభాకర్రావు, జెఎసి చైర్మన్ కె.లక్ష్మయ్యలు కోరారు.

# స్వర్ణ యజ్ఞోపవీతం బహుకరించిన న్యాయవాది రేఖ శ్రీనివాస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది రేఖ శ్రీనివాస్ శుక్రవారం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శిం చుకున్నారు. స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె, స్వామికి 'స్వర్ణ యజ్ఞోపవీతాన్ని' సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు. బంగారు యజ్ఞోపవీతం 49 గ్రాముల 940 మిల్లి గ్రాముల బరువు ఉందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు అభిషేకం, అర్చన చేసి స్వామి వారికి యజ్ఞోపవీతాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ , భక్తులు జోగేశ్వర్ కుమార్, సంజయ్ గుప్తా, కామేశ్వరరావు, రాజ్యలక్ష్మి, దేవి, లావణ్య సుధాకర్, జయశ్రీ సుధారాణి, రేఖ, భాను తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్కాలనీలోని కాపు సంఘం భవనంలో వనస్థలిపురం కాపు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భాంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తు తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా దంత, బిపి, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బొగ్గు సురేష్ వారి మెడికల్ సిబ్బంది సహకారంతో జరిగిన ఈ వైద్య శిబిరంలో కాలనీల వాసుల పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని వనస్థలిపురం కాపు సంఘం అధ్యక్షులు ఐ.ఎస్ కోటేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి ఎం. పున్నయ్య, కోశాధికారి ఎన్. రత్నారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్, ఉచిత వైద్య శిబిరంపర్య వేక్షణ కమటి సభ్యులు తోట హనుమంతరావు, వి.వి సత్యనారాయణ, ఎస్. వెంకటేశ్వర్రావు, పి. నరసింహ, సిహెచ్ ప్రసాద్, ఎస్. శ్రీనివాసరావు, ఆంజనేయులు, సత్తిబాబు, నరేందర్, సాయికుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో దండుగుల శశిధర్ ప్రతిభ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ కరాటే పోటీలలో ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థి దండుగుల శశిధర్ తన ప్రతిభను కనబరిచాడు. ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్న రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ హైపర్ కప్ - 2025లో ప్రగతి నగర్ లోని ప్రగతి విద్యానికేతన్ లో 4వ తరగతి చదువుతున్న దండుగుల శశిధర్ ప్రతిభ కనబరిచాడు. అండర్-10 సంవత్సరాల విభాగంలో పోటీపడిన శశిధర్ మూడో స్థానంలో నిలిచి ఔరా అనిపించాడు. నిరుపేద వడ్డెర కులానికి చెందిన శశిధర్ కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెన్సి కరాటే డో నిర్వాహకులువేణు కుమార్ మాస్టర్ శిక్షణలో గత కొన్ని రోజులుగా దండుగుల శశిధర్ శిక్షణ పొందుతున్నాడు.




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



హయత్నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సీఐ వినోద్ కుమార్ వివరాల ప్రకారం.. చాంద్రాయణగుట్ట హాఫీజ్ బాబా నగర్ లో నివాసం ఉండే ఎండీ మోసిన్ ఖాన్ (50) ఆటోనగర్లో గ్లాస్ దుకాణం నడిపిస్తున్నాడు. రోజు మాదిరిగానే పనులు ముగించుకొని ఈ నెల 6 న సాయంత్రం ఏడు గంటల సమయంలో తన బైక్ పై ఇంటికి వెళుతుండగా.. సాగర్ రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ వద్ద ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి ఎల్బీనగర్ మెడిసిటీ హాస్పిటల్ కు చికిత్స కోసం తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు. మృతుడి కుమారుడు ఎండీ గౌస్ ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఘనంగా శివ స్వాముల మహా పడి పూజ మహోత్సవం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సంగమేశ్వరం సేవా సమితి ఆధ్వర్యంలో శివ పడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని శివ పడి మహోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శివ మహా పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామరాజు, నాయకులు నల్తూరి కృష్ణ, భీమ్ సింగ్, యువ నాయకులు విష్ణు యాదవ్, హాజీ, గణేష్, స్థానిక నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# సంతాపం : కవాడిగూడ

డివిజన్ బీ జే పీ సీనియర్ నాయకుడు రంగ రాజు గౌడ్ చనిపోవడం దిగ్భ్రాంతి ని కలిగించిందని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. కింది స్థాయి నుండి కష్టపడి నగర నాయకుడిగా ఎదిగిన రాజా గౌడ్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమైనది అన్నారు.కవాడిగూడ డివిజన్ అలాగే ముషీరాబాద్ నియోజకవర్గం లో బి జె పి బలోపేతం కావడం లో రాజా గౌడ్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. సుమారు 35 సంవత్సరాలుగా రాజా గౌడ్ తో తనకు అనుబంధం ఉందన్నారు. . జాతీయభావాల తో పార్టీ పట్ల అంకితాభావం తో కృషి చేసేవారు. కవాడిగూడ డివిజన్ లో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.- అన్నారు.తాను పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గా ఉన్నపుడు అంబేద్కర్ ఆవాస యోజన పథకం ద్వారా పేదలకు ఇండ్ల పట్టాల కై కృషిచేశారు. అలాంటి సీనియర్ నాయకుడి మరణం పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు ఆయన మరణం జాతీయ భావ సంస్థలకు ప్రత్యేకించి బి జే పీ పార్టీ కి తీరని లోటు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ కష్ట కాలంలో వారి కుటుంబ సభ్యులకి ఆ భగవంతుడు శక్తిని ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు

**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రం అందచేత

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఆర్టీసీ కాలనీ సమీపంలోని కేసీఆర్ బస్తీకి చెందిన ముస్కాన్ బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. బాధితురాలు మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంది. ఆమె దరఖాస్తును పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 1,50,000 (లక్షన్నర) ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. సంబంధిత ఎల్ ఓసీ పత్రాన్ని శుక్ర వారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందచే శారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు గౌలీకర్ దినేష్, సంతోష్ నాయుడు, నవాబ్ తదితరులు పాల్గొన్నారు



# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నూతన గృహప్రవేశ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ గృహప్రవేశ వేడుకలు, పూజలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అయన నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓక్రెడ్జ్ స్కూల్ విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందజేత




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7): మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వం ఉన్నతపాఠశాల విద్యార్థులకు మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో ఓక్రెడ్జ్ స్కూల్ విద్యార్థులు అర్జున్, రిత్విక్, దివాన్షలు క్రీడలపై అవగాహన కల్పిస్తూ అందరూ కలిసి కట్టుగా ఆడుకోవడానికి క్రికెట్‌కిట్, వాలిబాల్, ఫుట్‌బాల్, చెస్, క్యార మ్, బ్యాడ్మింటన్ రాకెట్లు పలు క్రీడా సామాగ్రితో పాటు ఒక సైకిల్‌ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో మండల స్థాయిలో ఉన్నారని, దాంతో పాటు వివిధ టోర్నమెంట్‌లో సాత్వికా నిహారి, హరినాథ్‌రెడ్డి, భరత్, చంద్రమోహన్, రమేష్, దిపికా, జస్వంత్ జాయ్, శివగణేష్, వరుణ్, దణేష్, చంద్రమోహన్, మల్లికా టీమ్, చరణ్ వెంకట్‌రెడ్డి పలు స్థానాలలో గెలచి బహుమతులు గెలుచుకున్నారని పి.టి. మాస్టర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, మాల్యాద్రి నాయుడు, అందెలక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దొలు బాబు, రాఘవేందర్, యాలల కిరణ్, ఆరిఫ్, సుమ నళిని, అన్షు, బిందు, రేఖ, మహేందర్, శ్రీనివాస్ చారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటనిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్
- కాంగ్రెస్ పాలనలోనే బీసీలకు న్యాయం
- 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం
- సీఎం రేవంత్‌రెడ్డి,భట్టి విక్కమార్క,మహేష్ గౌడ్, పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 07): ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలుకు తీర్మాణం చేసినందుకుగాను శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల చిత్రపటాలకు పాలాబిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...భారతదేశ చరిత్రలో ఫిబ్రవరి 5 వ తేది సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ దినంగా నిలచిపోతుందని అన్నారు. బడుగుబలహీన వర్గాలకు ఏపార్టీ చేయలేనంత సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు.



తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్,గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్,సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, బుక్క పాండురంగారెడ్డి,ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు ప్రభాకర్, బంటారం శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్, ప్రవీణ్, సల్మాన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
8 ఫిబ్రవరి 2025

# నులి పురుగుల నివారణ పై అవగాహన సమావేశం




జిన్నారం మేజర్ న్యూస్:జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ రాజకుమారి, డాక్టర్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ... అన్ని పాఠశాలల్లో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసులోపు విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.విద్యార్థులే కాకుండా వయోజనులు కూడా టాబ్లెట్లు వేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్య బృందం అధికారులు పగడ్బందీగా చేపట్టేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి,ఆర్ ఓ నర్సింలు, వార్డు ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, రిసోర్స్ పర్సన్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జిన్నారంలో... జిన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కోమలి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని వైద్య బృందం అధికారులు విజయవంతం చేసేలా సహకరించాలని కోరారు.ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సహచర్యానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి - డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ మేజర్ న్యూస్ : మాతా రమాబాయి బాబాసాహేబ్ డా. అంబేద్కర్ భార్యగా కేవలం కొందరికే తెలుసు కాని ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన మహోపాధ్యాయురాలు. చదువుకోక పోయిన విద్య యొక్క విలువను ఔపాసన చేసిన మహిళ మాత రమాబాయి 127 వ జయంతిని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అద్వర్యంలో శుక్రవారం నాడు గజ్వేల్ ఎస్టీ హస్టల్ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మాత రమాబాయి ఏప్రిల్ 4, 1906 లో డా.అంబేద్కర్ తో వివాహం చేసుకొని 9 ఏళ్ళ వయస్సు నుండే ఈ దేశ తలరాతను మార్చే మహనుబావుడికి చేరవ-యరన్నారు. ఆమెను డా. అంబేద్కర్ ను గౌరవంగా సాహెబ్ అని, అతడు ఆమెను ఆప్యాయంగా రాము అని పిలిచేవాడన్నారు. ఆమెకు 5 గురు సంతానం. యశ్వంత్, గంగాధర్, ఇందు ( కూతురు), రాజరత్న. యశ్వంత్ 1977 వరకూ జీవించి ఉండగా మిగిలిన ముగ్గురూ చిన్న వయసులోనే చనిపోవడానికి ప్రధాన కారణం- పేదరికం, ఆకలి, అనారోగ్యమన్నారు. డా. అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత్ తిరిగి వచ్చిన తరువాతే వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడిందన్నారు. ఆమె అనారోగ్యంతో సతమతమౌతున్నా డా.అంబేద్కర్ దాదాపు 10 సం. ఆమెను చూసే తీరిక లేనంత పని, అంతా తన అణగారిన ప్రజల కోసం. వారిని మేల్కొలపడం కోసం. దేశం కోసం .. ఆమెను నిర్లక్ష్యం చేయకతప్పలేదన్నారు.చనిపోయే ముందు సుమారు 6 నెలలు ఆమె మంచం మీదే గడిపి చనిపోయిన ముందు రోజు రాత్రి డా. అంబేద్కర్ ప్రక్కనే ఉండి ఓదార్చే ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదన్నారు. బిడ్డలను అర్ధాకలితో ఉంచుతూ ,ఆమె ఆకలి పడుతున్న రాత్రులు లెక్కలేనన్ని ఉన్నాయి. బిడ్డలు ఒక్కొక్కరూ అనారోగ్యంతో, పౌష్టికాహారం లోపంతో ప్రాణాలు కోల్పోతున్నా ఆమే మొక్కవోని దీక్షతో ఆమెను ఆమె ఓదార్చుకుంటూ, బాబాలాహెబ్ ను ఓదారుస్తూ అతడి ఉన్నత విద్యకు , సామాజిక ఉద్యమాలకు, రాజకీయ ఉద్యమానికి అందించిన సహకారం అనన్య సామాన్యం. అప్పుడప్పుడు ఆమె కష్టపడి సంపాదించిన సొమ్మును డా. అంబేద్కర్ కు పంపుతూ అతడి ఆశయ సాధనకు ఆటంకం రాకుండా చూసుకోవడం లోనే ఆమె త్యాగం ఉందన్నారు. సాహచర్యానికి నిలు నెత్తి నిదర్శనం రమాబాయి. కలిసి ఉండ లేకపోయినా కలిసి కట్టుగా దేశాన్ని ముందుకు నడిపించిడంలో ఇద్దరిదీ ఒకే రకమైన పాత్ర. అతడి వెనుక ఉన్న ఏకైక అండ ఆమె. డా. అంబేద్కర్ ఏమి సాధించాలని పట్టుదలతో అన్ని త్యాగాలు చేసారో, అన్ని త్యాగాలకూ ఆమె సమిధి గా ఆహుతి అయింది, అతడి త్యాగ ఫలితాలకు సహకరించింది. పేడ పిడకలను చేసి అమ్మి పిల్లలను సాకింది , వంట కూడా పిడకలతోనే చేసేదన్నారు. డా. అంబేద్కర్ 1940లో (1935లో రమాబాయి చనిపోయారు) రాసిన థాట్స్ ఆన్ పాకిస్తాన్ మాతా రమాబాయికి అంకితమిచ్చి ఆమె పట్ల తన ప్రేమను చాటుకున్నాడు. సహృదయరాలని, పరిపక్వత కలిగిన మహోన్నతరాలని, స్వచ్ఛమైన మనస్కురాలని ఆమెను ప్రస్తావించాడు. ఆమె ప్రతీ త్యాగం బాబాసాహెబ్ ద్వారా దేశానికి అంకితమైనది. భారత్ దేశం మదర్ ఇండియా గా కలకాలం గుర్తుండిపోయే వ్యక్తిత్వం మన అమ్మ రమాబాయిదన్నారు. ఈ కార్యక్రమంలో హస్టల్ వార్డన్ ,పిల్లలు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు శ్రీ మల్లికార్జున క్షేత్ర ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

గజ్వేల్ మేజర్ న్యూస్: వర్గల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున క్షేత్ర ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనుండగా, శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు ఎర్రవల్లి లోని ఫా%శీ%హౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. యాదవుల కులదైవమైన శ్రీ మల్లికార్జున స్వామితో పాటు శ్రీ భ్రమరాంబిక, శ్రీ కేతమ్మ విగ్రహాలు ప్రతిష్ఠించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తెచ్చారు. ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రతిష్ట మహోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని కేసీఆర్ చెప్పినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దేవగనిక



నాగరాజు, యాదవ సంఘం బాధ్యులు బిక్షపతి యాదవ్, యాదయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద -సుమారు 40 రేషన్ బియ్యం పట్టివేత



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న 40 కింటల బియ్యం విజిలెన్స్ ఎంగేజ్మెంట్ అధికారులు పట్టుకున్నారు, తూప్రాన్ ఆర్ ఐ ప్రేమ్ కుమార్ వివరాలు ప్రకారం గురువారం రాత్రి 1.30 నిమిషాల సమయంలో అల్లాపూర్ శివారులో టోల్ ప్లాజా వద్ద మల్కాజ్గిరి మేడ్చల్ వద్ద నుండి రేషన్ బియ్యం రామయంపేట్ తరలిస్తున్నట్టు బులోరా వాహనంలో 40 గంటల పిడిఎస్ బియ్యం మరియు నూకలు ఉన్నాయని, డ్రైవర్ లక్ష్మణ్ విచారించగా రామయంపేట్ కు తరలిస్తున్నట్టుగా చెప్పారు, ఇట్టి వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి ఆర్ఐ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, వీరభద్ర రైస్ మిల్ ఘనాపూర్ భద్రపరిచినట్లు తూప్రాన్ ఆర్ ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి




మద్దూరు/మేజర్ న్యూస్: ఫిబ్రవరి 20 21 తేదీలలో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మైసంపల్లి రాహుల్, తాడూరి భరత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శు క్రవారం మద్దూరు మండల కేంద్రంలో మండల కమిటీతో పాటు యూనిట్ కమిటీలు వేసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 20 21 తేదీలలో జరగబోయే జిల్లా ఆరవ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. విద్యారంగ సమస్యలపై అనునిత్యం పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమే అని అన్నారు. ఈ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణతో పాటు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిలాష్ రోహిత్ శ్రీకాంత్ అశ్విత మహేశ్వరి మీనాక్షి మానస విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారి ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### కారు లారీ ఢీకొని అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం

### మరొకరి పరిస్థితి విషమం




గజ్వేల్ మేజర్ న్యూస్ :సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు వద్ద తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రింగ్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ రాహదారిపై కారు ముందు వెళు



తున్న లారీని ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మ-రణించారు. మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గజ్వేల్ సిఐ సైదా తెలిపారు. క్షతగాత్రుల్ని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించినట్లు సిఐ సైదా తెలియజేశారు. కాగా మృతులు గోదావరిఖనికి చెందిన లింగం (48) ప్రణయ్ (24) గా పోలీసులు గుర్తించారు. గోదావరిఖని నుంచి హైదరాబాద్ కు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగమే ప్రమాదానికి గల కారణమని పోలీసులు తెలిపారు.వేగంగా వచ్చిన కారు లారీని ఢీకొట్టడం వల్ల ముందు సీట్లో ఉన్న ఇద్దరు స్పాట్ లోనే మరణించారని పోలీసులు తెలిపారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిశ్చితార్థం వేడుకలకు హజరై నాయకులు



మర్కుక్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అప్పాల స్వరూప- మల్లేశం కుమారుడు అప్పాల రాకేష్ నిశ్చితార్థం వేడుకలకు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరిపల్లెలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హల్ లో శుక్రవారం జరిగింది. ఈ నిశ్చితార్థం వేడుకలకు మాజీ జెడ్పీటీసీ సంగం సత్తయ్య , వేముల ఘట్టు మాజీ సర్పంచ్ సిద్దిపేట ఎల్లంలు కలసి నూతన వధువరులను ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జాలని యాదగిరి, బాలరాజ్ మహిపాల్ రెడ్డి , నరసింహ రెడ్డి, కటకం అరవింద చారి, రవి , నాయకులు తదితరులున్నారు.

# మాత రమాబాయి జయంతి

రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ఎస్సీ కాలనీలోని శుక్రవారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో మాత రమాబాయి 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత భోజన ఫ్రెంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ మాట్లాడుతూ తల్లీ రమాబాయి తన నల్గురి పిల్లల్ని సమాజానికి త్యాగం చేసిన త్యాగమూర్తి. ఉద్యమ నాయకురాలు రమాబాయి "మహాడ్ సత్యాగ్రహం"లో దాడికి గురైన వారిని పరపర్శించారు. "కాలారాం మందిర్ ఉద్యమాని"కి అన్ని రకాల సహాయం అందించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అంబేడ్కర్ కు మానసిక శాంతిని కల్పించారు. ఇదేకాకుండా షాహు మహారాజ్, ప్రబోధన్కర్ ఠాక్రే అంబేడ్కర్ లాంటి మహనీయుల మధ్య ఉద్యమ చర్చలకు ఊతమిచ్చిన స్ఫూర్తి ప్రదాత



రమాబాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, కవిత, సిరి, అనుషవ్వ, యాదమ్మ, వాణి, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దెడ గ్రామపంచాయతీ పరిధిలో గల సేలంపు గ్రామ శివారులో వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు 3 టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు వివరాలలోకి వెళితే చేర్యాల మండలం ఆకులూరు గ్రామానికి చెందిన దొండకాయల కనకయ్య 50 సంవత్సరాలు అనే వ్యక్తి కూలి పని చేస్తూ సిద్దిపేట హనుమాన్ నగర్లో తన భార్య లక్ష్మితో నివాస ఉంటున్నట్లు తెలిపారు గురువారం మధ్యాహ్నం ఇంటి నుండి బయలుదేరి తన సొంత గ్రామానికి వ్యవసాయ పాడి నిమిత్తము వెళు ళ్ళుచున్నాడు అని చెప్పి తన యొక్క టీవీఎస్ ఎక్సెల్ ఏపీ 09 ఏ జెడ్ 7907 గల మోటార్ సైకిల్ పై బయలుదేరి వెళ్లినట్టు మృతుని భార్య లక్ష్మి తెలిపారు రాత్రి 9:30 నిమిషాల వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య లక్షులు మృతుని ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో ఊర్లో ఉంటాడని భావించి ఆయన సిద్దిపేట రంగనాథ్ పెళ్లి వరకు చూసి ఎలాంటి ఆచూకీ తెలియలేదని అన్నారు శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో రాజీవ్ రహదారి నుండి సేలంపు మీదుగా బందరం వెళ్లే దారిలో అడ్డగుట్ట సమీపంలో రోడ్డుపై మూర్తుడు కనుకయ్య చనిపోయి ఉన్నాడని గుర్తించి పరిశీలించిన పరిశీలించగా మెడ చుట్టూ నల్లగా కమ్మ్యానిన గాయము ఉన్నట్లు తెలిపారు గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి భూమి కబ్జాలో ఉండి సాగు చేసుకుంటూ ఉండగా జప్తి నాచారం గ్రామానికి చెందిన లక్ష్మీ ఆడబిడ్డ భర్త అబ్బు లింగం అబ్బు యాదవ అబ్బు కృష్ణమూర్తి మర్పడ గ్రామానికి చెందిన పిండి ఎల్లం గారెలు కలిసి భూమి మాది అనే విషయంలో మాతో పలుమార్లు పంచాయతీలు చేశారని నలుగురు భూమి పంచాయతీ విషయం మనసులో పెట్టుకొని లక్ష్మీ తన భర్తను అడ్డు వస్తున్నాడని కక్ష పెంచుకొని ఉద్దేశపూర్వకంగానే రాత్రి సమయ గొంతు పిసికి ఎక్కడో చంపి శివమ తీసుకోవచ్చి బండిపై పడిన పడి మృతిచెందినట్లు చిత్రీకరించారని మాకు పలు అనుమానాలు వారిపై కలుగుతున్నాయని భార్య లక్ష్మి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు సంఘటన స్థలాన్ని సిద్దిపేట ఏసీబీ మధు సందర్శించి బ్లూ స్టీల్ ద్వారా ఆధారం స్వీకరించినట్లు తెలిపారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని స్థానిక బసవేశ్వర మందిరంలో జరిగిన నాయికోటి ఉమాదేవి,దయాకర్ ల ప్రథమ పుత్రిక లావణ్య, ప్రశాంత్ ల వివాహ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తధానంతరం పట్టణంలోని జిటీఆర్ వెంచర్లో చాపల కిష్టయ్య కుమారుడు రవి, సంగీత ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు సదాశివపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ నాయక్, రాంచందర్ రావ్, చాపల హన్మంతు, సాతాని నరేందర్, రాగం అనిల్, తాలెల్మ రాము, సోమ శంకర్, అఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఏ మ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి




రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండలం పరిధిలోని శౌకత్ పల్లి తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడావత్ మంగి పత్తి నాయక్, ల కుమార్తె సౌందర్య వివాహానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుష్ప భర్త స్వామి,రెండు రోజుల క్రితం మరణించగా వారి సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, పప్పుల కిష్టారెడ్డి, కోఆప్షన్ సభ్యులు గౌస్,గోపరి నర్సింలు,అరుణ్ కుమార్,రెడ్డిశెట్టి రవీందర్,చల్మేటి నాగరాజు,రాజు నాయక్, మావురం రాజు, నరేందర్ నాయక్, రంజిత్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, నాయిని లక్ష్మణ్,లచ్చపేట రాములు గౌడ్,సూరా మల్లేశం, మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగి ఇళ్లు దగ్ధం

### - లక్ష 12 వేల రూ. నగదు నష్టం - బంగారు ఆభరణాలతో పాటు 75 కిలోల బియ్యం,30 కిలోల జొన్నలు నష్టం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ఇళ్లు దగ్ధమైన ఘటన మండలంలోని రాయిపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది దుర్జకాడి మొహమ్మద్ అనే వ్యక్తి గృహం దగ్ధమైంది.శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో విద్యుత్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొనే లోపు స్థానికులు మంటలను ఆర్పిన లాభం లేకుండాపోయిందని బాధిత కుటుంబీకులు నిరాశ్రయులయ్యారు.ఇంటిలోపల బద్రపరుచుకున్న లక్ష 12 వేల రూ. నగదు,5 తులాల బంగారం,75 కిలోల బియ్యం,30 కిలోల జొన్నలు,వంట సామాగ్రి,ధరించే వస్త్రాలు నష్టపోయాయి అంటు కుటుంబీకులు తెలిపారు.దాదాపు 4 లక్షల 50 వేల రూ. నష్టపోయినట్లు పేర్కొన్నారు.ఘటన స్థలానికి స్థానిక ఎస్సై నారాయణ,అర్ఐ పర్యవేక్షించి నష్టపోయిన నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.విషయం తెలుసుకున్న అందోల్ నియోజక వర్గం మాజీ శాసనా సభ్యులు క్రాంతి కిరణ్,బాధిత కుటుంబాన్ని పరామర్శించిన



మనోధైర్యాన్ని ఇచ్చారు.నష్టపోయిన కుటుంబీకులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## భార్య బావమరిదికి కత్తి తో పొడిచిన వ్యక్తి అరెస్ట్




రేగోడు మేజర్ న్యూస్: భార్యను, బావమరిదిని కత్తితో పొడిచి పారిపోయిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు స్థానిక ఎస్ఐ పోచయ్య శుక్రవారం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. రేగోడు గ్రామానికి చెందిన ద్యారంగుల వెంకయ్య అదే గ్రామానికి చెందిన నాగమణి భార్య భర్తలు. కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 3న రాత్రి తల్లిగారి ఇంటివద్ద ఉన్న భార్య నాగమణితో భర్త వెంకయ్య మళ్లీ గొడవకు దిగాడు. భార్య నాగమణిని, అడ్డువచ్చిన బావమరిది.గురువయ్యను కత్తితో పొడిచి పారిపోగా.. వెంకయ్యను పట్టుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.బాధితులు సంగారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజలకు రుణపడి ఉంటా : అభినందన సభలో చిట్టిబాబు



అందోల్ మేజర్ న్యూస్ : ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వాడు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పట్టణంలోని ఏర్పాటు చేసిన అభినందన సభలో చిట్టిబాబు అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించి ఐదు సంవత్సరకాలం కౌన్సిలర్ గా ఎన్నుకున్న వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సేవ చేస్తానని ఆయన అన్నారు. పదవిలో లేనప్పుడు ఆ వార్డులో తీవ్ర మంచినీటి సమస్య ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని, తక్షణమే తన సొంత డబ్బులతో మంచినీటి సమస్యను తీర్చానన్నారు. ఇలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన వార్డు ప్రజలను కోరారు. అనంతరం వార్డులోని ప్రజలు ఆయనకు ఘనంగా సన్మానించారు.

# గ్రద్దకు ప్రాణం పోసిన రైతు



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామానికి చెందిన యువరైతు కాట్రాల రమేష్ రోజు మాదిరిగా వ్యవసాయ పొలం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అపస్మారక స్థితిలో ఉన్న గ్రద్ధ కనిపించిందన్నారు. వెంటనే ఆ గ్రద్దను రామాయంపేట పశు వైద్యశాలకు తీసుకెళ్లిన్నట్లు తెలిపారు.. వెటర్నరీ అసిస్టెంట్ భూమేష్ ఆ గద్దకు ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. దీంతో కోలుకున్న ఆ గ్రద్దను గ్రామ శివారులో విడిచిపెట్టడం జరిగిందని రమేష్ తెలిపారు.

# వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

కొండాపూర్ మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులతో కలిసి వరి పంటను పరిశీలించిన ప్రత్యేక అధికారి. సహాయ వ్యవసాయ సంచారకులు శ్రీదేవి. వరి పంటలకు వచ్చే తెగుళ్ల గురించి రైతులకు వివరించారు. డిజిటల్ క్రాఫ్ట్ సర్వే పంటల నమోదు పై చర్చించడం జరిగింది. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల





విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలతో విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు వసతి గృహాల లో ఏవైనా సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్. విస్తరణ అధికారి రవి రైతులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఏబీవీపీ క్రీడోత్సవ ఆటల పోటీలు

దుబ్బాకసూర్య మేజర్ న్యూస్:అఖి ల భారతీయ విద్యార్థి పరిషత్ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక వైశ్య భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ రాష్ట్ర కార్యాసమితి సభ్యులు గుడెల్లి లక్ష్మీపతి పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వారు మాట్లాడుతూ నవ యువ విద్యార్థులే మన దేశ భవిష్యత్తు నేటి యువత మానసిక ఒత్తిడిలకు గురై మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటురన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే విద్యార్థులంతా మొబైల్ ఫోన్లను విడిచి క్రీడల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగిందన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొని దేశ భవిష్యత్తుకై ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణిందర్ దుబ్బాక నగర కార్యదర్శి పెంటమ్ అజయ్ కుమార్ వివేక్ జేశ్వంత్ నీరజ్ శేఖర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ లో హైడ్రా కమిషనర్ పర్యటన

### - బాధితుల ప్లాట్ల సమస్యలు వినేందుకు వచ్చిన కమిషనర్ రంగనాథ్

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్, వెంకటరమణ కాలనీ బాధితుల ప్లాట్ల సమస్యలు వినేందుకు- వచ్చిన హైడ్రా కమీషనర్ రంగనాథ్, బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో శుక్రవారం నాడు హైడ్రా అధికారుల బృందం పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ... బాధితులు ప్లాట్లు కోల్పోయిన వారు కబ్జాలకు గురైన ప్లాట్లు వివరాలు పూర్తిగా పరిగణంలోకి తీసుకొని -అందరికీ సమన్యాయం చేస్తానని వారు తెలిపారు, ఐలాపూర్ భూములు కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటామని- తెలియజేశారు రంగనాథ్, రెండు నెలల గడువు కాలంలో ఐలాపూర్ లో పర్యటించి బాధితులకు న్యాయం చేస్తానని మీడియా సమావేశంలో ఆయన తెలిపారు,ప్లాట్ల బాధితులు ఎవరికి భయపడకుండా ఉండాలని ఆయన తెలిపారు, తొందర్లోనే మీ సమస్యలు నెరవేరుస్తామని ఆయన



తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పోలీస్ అధికారులు, గ్రామస్తులు, ప్లాట్ల బాధితులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలి

### ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా సబ్ కోర్ట్ మెజిస్ట్రేట్ జడ్జి స్వాతి రెడ్డి




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సబ్ కోర్ట్ మెజిస్ట్రేట్ జడ్జి స్వాతి రెడ్డి పేర్కొన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన లీగల్ సర్వీస్ అథారిటీ,అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.పాఠశాలలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ,విద్యార్థులు ట్రాఫిక్ పోక్సో చైల్డ్ లేబర్ చైల్డ్ మ్యారేజ్ 20 చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి 18 సంవత్సరాల వరకు చదువుపై దృష్టి పెట్టి తరువాత ప్రేమ మరియు పెళ్లిళ్లు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఈవయసులో చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సోషల్ మీడియా టీవీ ఫోన్ వంటి వాటికి వ్యసనం కాకుండా పుస్తకం చదువుతూ తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రతి ఒక్కరు అన్ని చట్టాలను తెలుసుకొని చట్టాలు కనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తోగుట సీఐ లతీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ ఎంఈఓ బచ్చలి సత్తయ్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం

**- నగదు పదివేల రూపాయలు అందజేశారు**

**- నిత్యం పేద ప్రజలకు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకుడు**

**: మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ సర్కిల్ పరిధిలోని శివంపేట్ మండలం దేవమ్మ గూడెం కు చెందిన నేనావత్ ఆంజనేయులు ప్రమాదవశాస్తు ఆక్సిడెంట్ కావడంతో మృతి చెందిన ఆ కుటుంబాన్ని పరామర్శించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే గ్రామం మండలం రాష్ట్రమంతా బాగుంటుందని ఆయన పేర్కొన్నారు, ముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధులనుండి వేల పదివేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గిరిజన అధ్యక్షుడు రవి నాయక్, రాజేందర్ నాయక్,కోళ్ల. ఫుల్ సింగ్, రాందాస్, గోపి, మాన్య, దీప్లా,తేజ,హనుమంతు, కోటి, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను సకాలంలో చెల్లించండి

### : పుర కమీషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాకసూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలోని 20 వార్డుల్లో ఉన్న ప్రజలంతా ఇంటి పన్నును సకాలంలో చెల్లించి పురపాలిక అభివృద్ధికి సహకరించాని పుర కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 13 14 18 వ వార్డుల్లో సిబ్బంది చేపట్టిన ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25వ ఆర్థిక సంవత్సరానికి గాను పెండింగ్ లో ఉన్న ఇంటి పన్ను నల్ల బిల్లులను చెల్లించడంతోపాటు వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్లను తీసుకోవాలని సూచించారు.పురపాలికలో ఆస్తి పన్ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దాదాపు రెండు కోట్లు ఉండగా ఇప్పటివరకు కోటి పది లక్షల రూపాయల పన్నులను వసూలు చేసినట్టు తెలిపారు. రానున్న నెల రోజుల్లో మిగతా 90 లక్షల రూపాయల పన్నులను కూడా వసూలు చేస్తామని తెలిపారు. దానితోపాటు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలోనే ఎర్లీ బర్డ్ పథకం కింద ఇంటి పన్నులను ముందస్తుగా చెల్లించినట్లయితే, 5% డిస్కౌంట్ లభిస్తుందన్నారు.అనంతరం 18వ వార్డులో నూతనంగా నిర్మించిన చిన్నపిల్లల ఉద్యానాన్ని పరిశీలించి పార్కును ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని విధుల్లో నిర్లక్ష్యం వద్దని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ వార్డు ఉద్యోగులు పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ సంస్కరణ సభ




కొండాపూర్ మేజర్ న్యూస్:-సత్తన్న ఆత్మీయులకు, 8.2.2025,శనివారం సాయంత్రం 5.00గంటలకు కీర్తి శేషులు శ్రీ %=%. సత్యనారాయణ సేవలకు గుర్తింపుగా అతని సంస్మరణ సమావేశం యోగభవన ప్రాంగణం బైపాస్ రోడ్ సంగారెడ్డిలో ఏర్పాటు చేయనైనది కావున ఆత్మీయులు, జర్నలిస్ట్ లు,తెలంగాణ ఉద్యమకారులు,యోగామిత్రులు, ప్రజా సంఘాలు,అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.సమాజం కోసం పనిచేసిన వ్యక్తులకు మనం ఇచ్చే గౌరవం, గుర్తింపు ఇదేనని వ్యక్తి అభివృద్ధి కోసం కాకుండా వ్యవస్థ బాగుకోసం పనిచేసే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన 6 ఏళ్ల ఎంఎల్సీ పదవిని త్యాగం చేసిన మహనీయుడు. అందరు సంస్మరణ సమావేశానికి రావలసినదిగా నరసింహారెడ్డి తెలిపారు.

# ఘనంగా గీతం ప్రమాణ-2025 ప్రారంభం

- మూడు రోజుల పాటు కొనసాగనున్న విద్యార్థుల వేడుక అలరించనున్న ప్రముఖులు








పటాన్ చెరు మేజర్ న్యూస్.... హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వార్షిక ఉత్సవం. ప్రమాణ-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక, సాంస్కృతిక, సంక్షేమ కార్యక్రమాల మేలు కలయిక అయిన ఈ వేడుక ప్రారంభోత్సవంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ సీహెచ్, రూపేష్ ముఖ్య అతిథిగా, SYNYCS గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. విశేషమైన విజయాల కోసం కృషి చేయాలని, అత్యుత్తమ ప్రదర్శనకు తమను తాము సన్నద్ధం చేసుకోవాలంటూ విద్యార్థులను ఎస్పీ ప్రేరేపించారు. హద్దులను అధిగమించి ఆయా వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులకు అనుగుణంగా జీవితంలో రాణించాలని శ్రహంజ్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ప్రమాణ - 2025 అధ్యాపక సలహాదారు డాక్టర్ పి.త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు, పలువురు అధ్యాపకులు, తదితరులు ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో ఆయా కార్యక్రమాలలో పాల్గొని, ఈ మూడు రోజుల వేడుకను విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రమాణ-2025 తొలి రోజు గీతం నమూనా ఐక్యరాజ్య సమితి (జీఎంయూఎన్), వయ్యారంగా చీర ధరించే కార్యశాల, క్లాసికల్-ఫ్యూజన్ డ్యాన్స్ పోటీలు, రంగోలి పోటీ, లైవ్ పెయింటింగ్-స్కెచింగ్, డిబేట్ పోటీలు, ఓపెన్ మైక్ లతో పాటు పలు వర్క్ షాపులు, రిక్రియేషనల్ థెరపీ, మెంటల్ హెల్త్ బింగో వంటి ఉత్తేజకరమైన సంక్షేమ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ప్రఖ్యాత కళాకారులు నికితా గాంధీ, మంగ్లీ తమ పాటలతో యువతను ఉర్రూతలూగించారు. ప్రమాణ-2025 విద్యార్థులు తమ సృజనాత్మకత, ఆవిష్కరణ, సమగ్రతను ప్రదర్శించడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉంటుందని హామీ ఇవ్వడమే గాక, అవధులు లేని ప్రతిభా స్ఫూర్తిని చాటిచెబుతోంది.

# లద్నూర్ లో బి ఆర్ ఎస్ నాయకుల సన్నాహక సమావేశం



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలతో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేశారు ప్రతి నాయకుడు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి, గులాబీ జెండా ఎగరవేసి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, క్లస్టర్ ఇన్చార్జిలు ముస్త్యాల నాగేశ్వరరావు, బూరగొని తిరుపతి గౌడ్, బి రెడ్డి ఇన్నారెడ్డి, బూడిగ శీను గౌడ్, లద్నూర్ మాజీ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, గ్రామ శాఖ అధ్యక్షులు నంద శ్రీను, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలో కొల్చారం మిత్ర బృందం


పత్రిక విలేకరులు ఆయా పార్టీ సీనియర్ నాయకులు పెళ్లి వేడుకలో పాల్గొని వధూవరులను దీవించారు.

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లూరి నర్సింలు కుమారుని వివాహ వేడుకల్లో నూతన వధూవరులు అనూష కిరణ్ కుమార్ తూప్రాన్ దేవి గార్డెన్ లో నూతన వధూవరు ను దీవించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు కొల్చారం మిత్ర బృందం వధూవరు ను దీవించారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వరం దేవన్న గారి శేఖర్ వడ్ల ప్రభాకర్ కరెంట్ రాజా గౌడ్ చెన్నయ్య ముత్యం ప్రవీణ్ కుమార్ గంగసాని మహేశ్వర్ రెడ్డి దేవన్న గారి ప్రశాంత్ వనమాల శ్రీధర్ వడ్ల శివకుమార్ రాజు శ్రీశైలం సాయి భాస్కర్ చిన్న రాములు పాంద్ర వెంకటేశం శ్రీనివాస్ మ్యాదరి సత్యనారాయణ తమ్మలి సంతోష్ అశోక్ గ్యాస్ కృష్ణ అంజనీపుత్ర కృష్ణ నరేందర్ రెడ్డి ముత్యం శ్రీనివాస్ రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ శివకుమార్ గౌడ్

# నవ వధువుకు పుస్తెమెట్టెలు అందజేసిన మార్కుక్ మండల్ బి ఆర్ ఎస్,


## బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్



మార్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కల పెంటమ్మ నర్సింలు గారి కూతురు మమత వివాహానికి పుస్తెమెట్టెలు అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు చెక్కల మల్లేశం చెక్కల కరుణాకర్ కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

# పురపాలక సంఘం బకాయిలు చెల్లించాలి

: పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని:మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణ ప్రజలకు ఏమనగా 2024-25 కు సంబంధించిన ఆస్తి పన్ను నల్ల బిల్లులు వ్యాపార లైసెన్స్ వ్యాపారస్తులు త్వరలో చెల్లించి తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు పురపాలకు సంగం సంబంధించిన బకాయిలను చెల్లించిన వెడల 2019 చట్టం ప్రకారం తూప్రాన్ మున్సిపాలిటీ బకాయిని చెల్లించినట్లయితే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలని పేర్కొన్నారు,

# కురుమ సంఘం భవన నిర్మాణానికి చేయూత



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ ఉమ్మడి మండలంలోని కమలాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కురుమ సంఘం భవనానికి గ్రామ మాజీ ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ యాదవ్ లో తమవంతగా సిమెంట్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల అభివృద్ధి కోసం తమ వంతు కృషి ఎల్లప్పుడూ అందిస్తున్నానని అన్నారు. నూతన భవన నిర్మాణానికి 50 సిమెంట్ బ్యాగులు గతంలో 60 వేల రూపాయలతో కురుమ సంఘం భవనానికి బోరు వేయించడం జరిగిందని అన్నారు. కురుమ సంఘ భవన నిర్మాణానికి తమ వంతు కృషిని అందజేస్తూ తమ అభివృద్ధికి సహకరిస్తున్న కళ్యాణి కమలాకర్ యాదవ్ దంపతులకు కురుమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్పుల యాదగిరి, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బాపిరాజు, కొలుపుల రాజేష్, రాములు కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మహిళా మండలి

## అధ్యక్షురాలుగా గుండెగోని లలిత



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన గుండెగోని లలిత మల్లేశం,ను కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, నియామక పత్రాన్ని శుక్రవారం లలిత మల్లేశంకు అందజేశారు. ఈ సందర్భంగా లలితా మల్లేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా తన నియమహకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి,కి సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ముధం లక్ష్మి, జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు, మండల నాయకులకు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పెళ్లి వేడుకలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లూరి నర్సింలు కుమారుని వివాహ వేడుకల్లో నూతన వధూవరులు అనూష కిరణ్ కుమార్ తూప్రాన్ దేవి గార్డెన్ లో నూతన వధూవరు ను దీవించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో పాటు నర్సాపూర్ కాంసెన్సీ బిఆర్ఎస్ నాయకులు మరియు కొల్చారం బి ఆర్ఎస్ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు కొల్చారం తాజా మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ మండల సీనియర్ నాయకులు ముత్యంప్రవీణ్ కుమార్ చెన్నయ్య చౌరి గారి చిన్న రాములు భాస్కర్ సాయి అంజనిపుత్ర కృష్ణ కొల్చారం కారోబార్ వడ్ల ప్రభాకర్ పాంద్ర వెంకటేశం శ్రీనివాస్ మ్యాదరి సత్యనారాయణ శ్రీశైలం బి ఆర్ఎస్ పార్టీ నాయకులువేడుకలో పాల్గొని వధూవరులను దీవించారు.